రంగారెడ్డి

# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
పేజీలు : 08 వెల : 04/-

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 42, ఎడిటర్ : పోలగోని రాజేష్, శుక్రవారం 04-4-2025

తక్షణం పనులు ఆపండి 2లో

భూ సర్వేను అడ్డుకున్న ఫార్మా రైతులు 3లో

# అకాల వర్షం.. ఆగమాగం





- వర్షం ధాటికి పెచ్చులూడిన చార్మినార్
- అప్రమత్తంగా ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి
- ఆరెంజ్ హెచ్చరికలు జారీ
- యాదాద్రి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు

**హైదరాబాద్ :** భారీ వర్షాలతో గురువారం జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు కురిసిన వర్షాల కారణం గా రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు మహిళ లు, వికారాబాద్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో మూగ జీవాల మృత్యువాత ప డ్డాయి. నాగర్ కర్నూలు జిల్లా పదర మండల కేంద్రంలో పిడుగుపాటుకు సుంకరి యాదమ్మ(40), గాజుల వీరమ్మ(50) అక్కడికక్కడే మృతిచెందారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మ గాయపడ్డారు. వీరు స్థానికంగా వేరు శనగ పంటలో కూలీపనులకు వెళ్లి వర్షం తీవ్రతతో తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మార్గమధ్యంలో పిడుగుపాటుకు గురయ్యారు. సమీపంలో వ్యవసాయ పొలాల్లో ఉన్న రైతులు గమనించి వీరిని ఆసుపత్రికి తరలించగా, యాదమ్మ, వీరమ్మ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒకే గ్రామానికి చెందిన వీరి మృతితో కోడోనిపల్లి గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మహబూబ్‌నగర జిల్లా గట్టు మండల కేంద్రంలో పిడుగుపాటుకు సిద్దప్ప అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతిచెందాయి. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ గ్రామంలో పిడుగుపాటుకు 23 గొర్రెలు, మేకలు చనిపోయాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామంలో బలరాం లయ్య అనే రైతు మేకలు కాస్తుండగా పిడుగుపడి అతడి 21 మేకలు చనిపోయాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో 22 జిల్లాల్లో భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కురియనున్నాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రటించింది. అవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్ర వ్యప్తంగా గురువారం మధ్యాహ్నం నుంచి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు పంటలు దెబ్బతిన్నాయి. సాయంత్రం ఏడు గంటల వరకు ఇరవై జిల్లాల్లో 70 మిల్లీ మీటర్ల నుంచి 97.8 మిల్లీ మీటర్ల మేరకు వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణశాఖ తెలిపింది. రానున్న రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో పలు జిల్లాల్లో ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను వాతావరణ శాఖ జారీచేసింది. గురువారం సాయంత్రం మూడు గంటల నుంచి ఏకధాటిగా కురిసిన వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. రాజధాని నగరంలో 28 చోట్ల పెద్ద ఎత్తున చెట్లు విరిగిపడ్డాయి, 48 ప్రాంతాల్లో వర్షం నీటితో వరద ప్రవాహంతో వాహనదారులు, ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు.

**పిడుగులు పడే ప్రమాదం**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని తెలిపింది. అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్థంబాలకు దగ్గర్లో ఉండరాదని కోరింది. వ్యవసాయపనుల కోసం వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించింది.

వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వాతావరణ శాఖ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. హైదరాబాద్ జంటనగరాల్లో ఎల్లో అలర్ట్ జారీచేసింది. అవసరం ఉంటేనే బయటకు రావాలని

మిగతా 2లో



# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

## - మంత్రి నారా లోకేశ్

- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా

**అమరావతి:** రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటు

మిగతా 2లో



# భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడి సమగ్ర అభివృద్ధి !!

- ప్రజాప్రతి నిధుల సూచనలు, సలహాలు పరిశీలిస్తాం..
- మార్పులు చేర్పులతో త్వరలోనే మాస్టర్ ప్లాన్
- మంత్రులు ఆనం, నారాయణ, సత్య కుమార్..

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటినీ సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని, రూ.ఐదు కోట్ల రాబడి వచ్చే ప్రతి దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మున్సిపల్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ సంబంధిత అధికారులతో గురువారం పశ్చిమ అభివృద్ధిపై తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజన చౌదరి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సుజనా ఫౌండేషన్ అడ్వైజర్ వేజెండ్ల శ్రీనివాసరావు పశ్చిమంలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని చేయవలసిన అభివృద్ధి పనులను, ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నైజాం గేటు వద్ద అండర్ పాస్, కేదారేశ్వరపేట నుంచి పాల ప్రాజెక్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం, మీసాల రాజారావు బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ వరకు బీ ఆర్ టీ ఎస్ రోడ్డు విస్తరణ, షాదీ ఖానాల అభివృద్ధి, కొండ ప్రాంతంలో రిటైనింగ్

మిగతా 2లో

# ఆ భూములెవరూ కొనొద్దు



హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలో భూములు ఎవరూ కొనొద్దని, ఒకవేళ ఎవరైనా కొన్నా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెనక్కి తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలలో అద్భుతమైన ఏకో పార్క్‌ను నిర్మించి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, హైదరాబాద్ నగర ప్రజలకు బహుమతిగా అందిస్తామని వెల్లడించారు. హైదరాబాదులో తమ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన హైదరాబాద్ ప్రజలకు

మిగతా 2లో

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంత్రి టీజీ భరత్ భేటీ



- పలు రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించిన టి.జి భరత్
- అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గురించి చర్చించిన టి.జి భరత్

2లో

# ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు
- కరీంనగర్, ఆదిలాబాద్ నేతలతో భేటీ
- రజతోత్సవ బహిరంగసభ నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు
- కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ పార్టీ రజతోత్సవ



2



# మూడు రోజులలో వంద ఎకరాలలో విధ్వంసం

## - సుప్రీంకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై సుప్రీం కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు కంచె గచ్చిబౌలి భూములపై చర్యలు నిలిపివేయాలని తెలంగాణ

మిగతా 2లో

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

## - ప్రధాని మోడీ



2

# అకాల వర్షం.. ఆగమాగం

అధికారులు స్పష్టం చేశారు. గురువారం రాత్రి వరకు అత్యధికంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో నారాయణపూర్ మండలం పరిధిలో వర్షపాతం నమోదు అయినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎ

హైదరాబాద్ నగరంలోనూ ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో అంతరయాలు లేకుండా విద్యుత్, జిహెచ్ఎంసి, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాలను వెంటనే పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలు జాగ్రత్తగా ఉండండి :మంత్రి పొన్నం**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆయన ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి చారిత్రక చార్మినార్ కట్టడం తూర్పు ఆగ్నేయం వైపు గల కొమ్ము మొదటి అంతస్థులోని కొంత భాగం పెచ్చులూడి పడింది. వర్షం ధాటికి భాగ్యలక్ష్మి మందిరం, చిల్లాకు మధ్యలో శిథిలాలు పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవటం ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. గత కొన్ని నెలల కిందటే కొమ్ములకు రసాయన ప్రక్రియ చేపట్టి వాతావరణ కాలుష్యం కారణంగా కొమ్ములపై పేరుకుపోయిన నల్లటి పొరను తొలగించారు. తిరిగి కొత్త కట్టడంలా తీర్చిదిద్దారు. కాగా ఆలయ క్యూలైన్ వెళ్ళే దారిలో పడిన శిథిలాలను పూజారులు పక్కకు తొలగించారు. ఆలయంలో చైత్ర నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారిని ప్రతి రోజు ఒక్కోరూపంలో అలంకరిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంఘటన జరగటంతో ఆలయ నిర్వాహకులు, భక్తులు ఉలిక్కిపడ్డారు. అయితే వర్షం కారణంగా పెచ్చులూడిన భాగానికి త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్లు భారత ఆర్కియాలజీ విభాగం అధికారులు తెలిపారు.

# ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ

గజ్వేల్: ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్‌లో ఈనెల 27 నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో పార్టీ అధినేత కెసిఆర్ సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పార్టీ అధినేత ఆ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ వింతైన పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. మార్పు కోరుకుంటూ ఆ పార్టీని అధికారంలోకి తెచ్చినా రైతుల కళ్ళలో కన్నీళ్లే మిగిలాయని విమర్శించారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలోనైనా తాను ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ ఎంపిలు బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్‌సి ఎల్.రమణ, ఎంఎల్‌ఎలు డా.కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీంనగర్ ), తోట ఆగయ్య (సిరిసిల్ల), జోగు రామన్న (ఆదిలాబాద్), బాల్క సుమన్ (మంచిర్యాల), మాజీ ఎంఎల్‌ఎలు వొడితెల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవి శంకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్టా మధు, కల్వకుంట్ల విద్యాసాగర రావు, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు, పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి, రమాదేవి, కిరణ్ కొమ్మెర, విలాస్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడి సమగ్ర అభివృద్ధి !!

వాల్ నిర్మాణం, ఏలూరు కాలువ, బందర్ కాలువ గట్టుల సుందరీ కరణ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల నిర్మాణం ఇల్లు లేని నిరుపేదలకు టిడ్కో ఇల్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ను కోరగా సానుకూలంగా స్పందించారు.ఇంద్రకీలాద్రి అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులకు టెక్నికల్ టీం కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి చేపట్టబోయే పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయం, పశ్చిమ లోని ఇతర ఆలయాల అభివృద్ధికి నివేదిక సిద్ధం చేశామన్నారు. భవిష్యత్తులో భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ లో పలు సూచన చేసామన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలను దృష్టిలో పెట్టుకొని ఐదు కోట్ల పైన రాబడి వచ్చే దేవాలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు. రెండో ఘాట్ రోడ్, మల్టీ లెవెల్ పార్కింగ్, క్యూలైన్ల ఆధునీకరణ , ఎలివేటెడ్ క్యూ లైన్ల నిర్మాణం తదితర అంశాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామన్నారు.

వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ%ా% రోగులకు వైద్యం అందించే విషయంలో సుజనా చౌదరి చేసే ప్రయత్నాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు డిజిటల్ వ్యసనాలకు లోను కాకుండా నషా ముక్త్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. పశ్చిమ లోని ప్రభుత్వ స్థలాలని గుర్తించి క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను 50% ప్రజలకు పూర్తి చేశామని 1% అనుమానిత కేసులను గుర్తించామన్నారు. ఆయుష్ మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , కోగంటి రామారావు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ , హరీష్, టెక్నికల్ టీం సభ్యులు బోరా శ్రీనివాస్ నాయుడు,వివిఎంసి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

# మూడు రోజులలో వంద ఎకరాలలో విధ్వంసం

ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై స్టే మంజూరు చేసింది.. కంచ గచ్చిబౌలి భూముల అంశంపె సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ రోజు మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం క్షుణ్ణంగా పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా కీలకం అయిన అంశమని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి అంశాలను అమికస్ క్యూరీ.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ఉంచింది.

**సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం..**

ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని సర్వోన్నత న్యాయస్థానం ప్రతివాదిగా చేర్చగా.. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటిని ప్రశ్నల వర్షం కురిపించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, జేసీబీలతో చెట్లను తొలగించే ముందు అయినా సీఈసీ అనుమతి తీసుకున్నారా..? అని నిలదీసింది. రాష్ట్రంలో ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యతని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**సుప్రీంకోర్టు ఆగ్రహం**

ఒక్కే రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని సుప్రీం కోర్టు సీరియస్ అయ్యింది. తమ ప్రశ్నల అన్నింటికి సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేస్తూ తీర్పునిచ్చింది. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోలేరని.. తెలంగాణ సీఎస్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతగా సుమోటోగా విచారణ చేపట్టామని.. హైకోర్టు రిజిస్ట్రార్ ను ప్రత్యక్ష పరిశీలనకు పంపించి నివేదిక తెప్పించుకున్నామని పేర్కొంది.. ఆ రిపోర్టును పరిగణనలోకి తీసుకున్నామని జస్టిస్ గవాయ్ ప్రకటించారు. కాగా,నెల రోజులల ఒక కమిటీ వేసి ఆ భూములపై సర్వే చేయించాలని ఆదేశించింది.. ఆరు నెలల లోపు నివేదిక తమకు చేరాలని కూడా ఆదేశించింది

**అన్నీ నిలుపుదల చేయండి..**

ఇదే అంశంపై ఈ రోజు పొద్దున సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మధ్యాహ్నం 3.30 గంటల్లోగా నివేదిక అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 ఏళ్లుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఈ భూమి వివాదంలో ఉందని ప్రభుత్వ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అసలు ఎక్కడా.. అటవీ భూమి అని ఆధారాలు లేవని ప్రభుత్వ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తాజాగా మరోసారి ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వ చర్యలు అన్నీ నిలుపుదల చేయాలని ఆదేశించింది.

# తక్షణం పనులు ఆపండి

- కంచ గచ్చిబౌలి భూముల్లోప్రభుత్వ తీరుపై సుప్రీం ఆగ్రహం
- మూడు రోజుల్లో 100 ఎకరాల్లో చెట్ల నరికివేత చిన్న విషయం కాదు చట్టాన్ని
- చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ గవాయి చెట్ల నరికివేతకు
- అనుమతి తీసుకున్నారా అని నిలదీసిన న్యాయమూర్తి తదుపరి ఆదేశాలు
- ఇచ్చే వరకు ఒక్క చెట్టూ కూల్చవద్దని ఆదేశం హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలోని
- ఫోటోలు అక్కడి పరిస్థితికి అద్దంపడుతున్నాయని వ్యాఖ్య ఉల్లంఘనలు
- జరిగితే సిఎస్ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని స్పష్టీకరణ సిఎస్‌ను ప్రతివాదిగా
- చేర్చిన సుప్రీం కోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి
- ఆదేశం సుమోటోగా కేసు నమోదు ఈ నెల 16 వరకు కేసు వాయిదా



హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ తీ రుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కీల క ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇ చ్చేంత వరకు అన్ని రకాల చర్యలు నిలిపివేయాల ని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గ చ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పను లు చేపట్టొద్దంటూ స్టే విధించింది. సర్వోన్నత న్యా యస్థానం ఆదేశాల మేరకు గురువారం మధ్యా హ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు.

హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ఈ వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేసింది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అత్యున్నత న్యాయస్థానం ప్రతివాదిగా చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సిఇసి అనుమతి తీసుకున్నారా..? అని నిలదీసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తమ ప్రశ్నలకు సిఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొవచ్చారు. అటవీ భూమి (ఫారెస్ట్ ల్యాండ్) అని ఆధారాలు లేవని న్యాయస్థానానికి తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వడం లేదని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

16కు వాయిదా : కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీలోని అధికారులు కూడా జవాబు చెప్పాలని ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సిఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలుపుతూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టులోనూ విచారణ : మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సియు విద్యార్థులు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. బుధవారం రోజున ఒకరోజు పనులు ఆపాలని ఆదేశించిన ధర్మాసనం ఈనెల 7 వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించింది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గురువారం ఉదయం హైకోర్టు రిజిస్ట్రార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూములను పరిశీలించారు. దాదాపుగా ఐదు కిలోమీటర్ల కాలినడకన పర్యటించి వివరాలు సేకరించారు.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

చేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది?

ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంత్రి టీజీ భరత్ భేటీ

**కర్నూలు :** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి, కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు.

దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈ ప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ తెలిపారు. ఈ రైల్వే సౌకర్యాలపై తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారన్నారు.

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసం లోని గాథలు భాగమని మోడీ అన్నారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోడీ థాయ్‌లాండ్‌కు వెళ్లారు. ప్రధానుల భేటీ తరువాత మోడీ మాట్లాడుతూ " భారత్‌థాయ్‌లాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18 వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను " అని హర్షం వ్యక్తం చేశారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ . ఇండోఫసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోడీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని , విస్తరణ వాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోడీ పదవ 'రామ' గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

# సర్కారుకు కంటి పరీక్ష

**- ప్రత్యేక డ్రైవ్ నిర్వాహణకు పీఎంల కొరత**

**- ఉన్నది ఇద్దరే, కావాల్సింది 26 మంది**

**- సోమవారం నుంచే ఆరేళ్లలోపు చిన్నారులకు కంటి పరీక్షలు**



**హైదరాబాద్:** చిన్నారుల స్క్రీనింగ్ పరీక్షలకు సిబ్బంది కొరత వెంటాడుతుంది. జిల్లాలో 28 మంది పీఎంఓ(ప్రిన్సిపల్ మెడికల్ ఆప్తల్మాలజీ ఆఫీసర్) వైద్యులు అవసరముండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉండటం మూలానా గడువులోగా పూర్తయ్యేనా అనే సందేహం వెంటాడుతంది. ఇదిలా ఉండగా జిల్లాలోని ఆరేళ్లలోపు చిన్నారులకు మూడు నెలల్లోగా కంటి పరీక్షలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో సిబ్బంది కొరతతో వైద్యాధికారులు ఆలోచనలో పడ్డారు. జిల్లాలో ఇరవై ఎనిమిది బృందాలుగా మూడు నెలల్లో ఆరేళ్లలోపు చిన్నారులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగా ప్రతి బృందంలో పీఎంఓ, ఏఎన్ఎం, మెడికల్ అధికారి, ఫార్మసిస్టులు ఒక్కొక్కరు చొప్పున ఉండాల్సి ఉంది. కానీ సిబ్బంది కొరత వల్ల ఇద్దరు మాత్రమే పీఎంలు ఉండగా, ప్రస్తుతం ఇతర సర్వేల మూలాన ఏఎన్ఎంల కొరత కూడా అధికంగా ఉంది.

**917 అంగన్‌వాడీ కేంద్రాల్లో...**

ఆరేళ్లలోపు చిన్నారుల్లో కంటి సమస్యలను గుర్తించి ఆదిలోనే ఆ సమస్యను అంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న ఈ స్క్రీనింగ్‌లో జిల్లాలోని 917 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులు పాల్గొననున్నారు. అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నుంచి కింగ్‌కోటీ, నాంపలి రెండు ప్రాంతాల్లోని సెంటర్లలో ప్రస్తుతానికి ప్రారంభించనున్నారు. ఈ కంటి పరీక్షలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. చిన్నారుల్లో వచ్చే కంటి సమస్యలను గుర్తించి తీవ్రతను బట్టి తదుపరి చికిత్సనందించనున్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి

**ఆంజనేయ స్వామి దేవాలయానికి**

**5 లక్షలు నిధులు మంజూరు**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన, గౌరారం వెంకటరెడ్డి**



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 03):. మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామములో ఆంజనేయ స్వామి దేవాలయానికి సీసీ రోడ్లు నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అడగగానే ఐదు లక్షలు నిధులు మంజూరు చేయడం ద్వారా గౌరవరం వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. మా గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించడం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరి సమక్షంలో శ్రీ ఆంజనేయ దేవాలయం ముందు సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్లం యాదగిరిరెడ్డి, చీర శేఖర్, యాదయ్య, పల్లపు నరేష్, చీర శివరాజ్, డేరంగుల పెద్ద యాదయ్య, డేరంగుల అంజయ్య, పేట రమేష్, లచ్చయ్య, బోడ యాదయ్య, గుండెల్ని ఈశ్వరయ్య, కప్పాటి మల్లేష్, కప్పాటి స్వామి, అచ్చంపేట బుచ్చయ్య, సాయిబాబా, డేరంగుల రమేష్, డేరంగుల చిన్న యాదయ్య పల్లపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలపాలి : మందాడి అరవింద్ యాదవ్

**షాద్ నగర్ లో ఘనంగా సన్మానం.**





**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 3) :** ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించాలి యువకులు ప్రజలకు తెలుపాలనితెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మరియు మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తున్న మందాడి అరవింద్ యాదవ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల పర్యటనలో భాగంగా కార్యక్రమాల్లో పాల్గొని హైదరాబాద్ కు వెళుతూ షాద్ నగర్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు షాద్ నగర్ బైపాస్ యమ్మీ హోటల్లో కాసేపు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు యువత ముందుండి అవగాహన కల్పించాలని కోరారు. కార్యకర్తలతో నాయకులతో కాసేపు సరదాగా మాట్లాడిన అనంతరం మందాడి అరవింద్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా మాజీ అధ్యక్షులు పి. వాసు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, శంకర్ యాదవ్,రాజేష్ యాదవ్,చీపిరి శివరాంలుయాదవ్,జర్నలిస్టు దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు.

**తనిఖీ చేసిన పంచాయతీ కార్యదర్శి వెంకటేష్.**




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 3) :**కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామం లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వందరోజుల ఉపాధి పనులను గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేష్ గురువారం పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి తో పాటు అసిస్టెంట్ రాములు,కానుగుల రవి,కుమార్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే ను అడ్డుకున్న ఫార్మా రైతులు

**-భూములు ఇచ్చేదే లేదు రైతులు ఆందోళన**
**-తాసిల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో భూ సర్వేకు సిద్ధమైన రెవెన్యూ అధికారులు**
**-పోలీస్ అధికారులకు రైతుల మధ్య వాగ్వాదం**
**-మాజీ సర్పంచ్ భాష, సాయిని అరెస్టు చేసిన పోలీసులు**
**-కందుకూరు పోలీస్ స్టేషన్ కు తరలింపు**
**-ఫార్మా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్**

**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 03):.** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామంలో ఫార్మా రైతులు అధికారుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. గురువారం ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, యాచారం తహసిల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో ఫార్మాసిటీ కోసం భూ సర్వే నిర్వహించి హద్దురాళ్ళు పాత తుండంగా, భూ సర్వే చేస్తున్న అధికారులను రైతులు అడ్డుకున్నారు. కోర్టు స్టే ఆర్డర్ ఉందని చెప్పిన అధికారులు హత్తురాలు పెట్టడంతో ఫార్మా రైతులు నిరసనకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లో భూ సర్వే చేసేది లేదని, రైతుల తేల్చేసి చెప్పడంతో పరిస్థితి ఉద్రృతంగా మారింది. ఉతృత్తాన్ని గమనించిన పోలీసులు రైతులను అరెస్టు చేయడం జరిగింది. మేడిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, రైతులు ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చేదే లేదని ఘాటుగా స్పందించారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ రెవిన్యూ అధికారులు జెసిపి పనులు ప్రారంభించారు.

ఫార్మాసిటీ రైతులకు ఎకరానికి 121 గజం స్థలం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టా భూములు ఫార్మా కు ఇవ్వబోమని రైతులు అడ్డుపడుతున్నారు. మాజీ సర్పంచ్ పచ్చ భాష, సాయిని పోలీసులు అరెస్టు చేసి, కందుకూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్, బిఆర్ యస్ ప్రభుత్వాలు యాచారం, కందుకూరు, ప్రజలకు అన్యాయం చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు దున్నుకొని జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో ప్రజలను మోసం చేసి ప్రభుత్వాలు మా భూములు గుంజుకొని రోడ్డున పడేశారు. మా పిల్లలు, మా కుటుంబాలు ఎక్కడ ఉండాలి, ఎక్కడ పోవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ రద్దయ్యే వరకు పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండి పోరాడాలని నిర్ణయించుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్లు, వెంకటేశ్వర్లు, సాయి





కృష్ణ, సతీష్ రెడ్డి, ఆర్ ఐ రామకృష్ణ, మురళి కృష్ణ, డిసిపి సత్యనారాయణ, అడిషనల్ డీజీపీ సునీత రెడ్డి, ఏసిపి రాజు, యాచారం సీఐ, నందీశ్వర్ రెడ్డి, ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత త్రాగునీరు ప్రారంభించిన పల్లె ఆనంద్






## సేవ కార్యక్రమాలు అంటేనే పల్లె బ్రదర్స్ గుర్తొస్తారు

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 3):** ప్రజలకుసేవ చేయడం మా కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరం అని పల్లె ఆనంద్అన్నారు గురువారం కేశంపేట్ మండల కేంద్రంలో కీ''శే'' పల్లె పద్మమ్మ-వెంకటయ్య(కొండారెడ్డిపల్లి సర్పంచ్ గార్ల జ్ఞాపకార్థంగా కేశంపేట్ మండలకేంద్రంలో (చలివేంద్రం) ప్రజలకు ఉచిత త్రాగునీరు ప్రారంభించిన పల్లెఆనంద్ కుమార్,ఎండాకాలంలో మండల ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషం అని ప్రజలు అభినందిస్తున్నారు. మండలం లో ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం పల్లె వారి బ్రదర్స్ కు ఆనవాయితీగా వస్తుంది అని పలువురు అభినందిస్తున్నారు. పల్లె ఆనంద్ కుమార్ మండల పరిధిలోని గ్రామాలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని కోరుకుంటున్న ప్రజలు.ఎండాకాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసినట్టుగానే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలు సహకరించాలని కోరారు.పల్లె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ...మా అమ్మ నాన్నల పేర్ల మీద ప్రతి సంవత్సరం నిర్వహించినట్లు ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది కేశంపేట మండలానికి వచ్చే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగం పంచుకోవాలని కోరుతున్నాను అని అన్నారు, ప్రజల సహకారంతో మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రజలందరూ అందులో భాగస్వాములు కావాలని మండల ప్రజలను ఆయన కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆజాం అలీ, ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,రాములు,నర్సింలు,మల్లేష్,అనసూయ, సంతోష్,సురేష్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,నాగేష్,పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోలేపల్లి వనం మైసమ్మ బ్రహ్మోత్సవాలు




**లిఅమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్.**

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 3** పోలేపల్లి వనం మైసమ్మ అమ్మవారి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై కొలువై ఉన్న శ్రీ వనం మైసమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు గత మూడు రోజుల నుండి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం వేద మంత్రోత్సరణల నడుమ వేలాది మంది భక్తుల నడుమ యంత్ర ప్రతిష్ట తో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్మాన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయ గుడి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి పీసీసీ సభ్యులు జాల నరసింహ్మారెడ్డి, జాల తిరుమల్ రెడ్డి వారి దంపతులు హాజరై అమ్మవారిని దర్శించుకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి అమ్మవారిని దర్శించుకుని ఏ కోరిక కోరినా తప్పకుండా నెరవేరుతుందని వారు పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పోలేపల్లి రాంనగర్ గ్రామం నుండి ప్రచారాన్ని మొదలుపెట్టామని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.అమ్మవారు దీవెనలు పొంది ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దాతలు సహకారంతో దినదిన అభివృద్ధి చెందుతున్న అమ్మవారి దేవాలయం మునుముందు మరో మైసిగండి లాగా అభివృద్ధితో ముందుకు వెళు_ందన్నారు. అమ్మవారి దీవెనలు అందరికీ కలిగి సుఖ సంతోషాలతో ముందుకు వెళ్దాం అన్నారు.

ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్మాణం కోసం సహకరించిన దాతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రతి ఒక్కరికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్ గారి నాయక్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, గడ్డం పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్ దొంతం వెంకట నరసింహారెడ్డి,ముచ్చర్ల యాదగిరి, వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, ఆర్ ఎన్ ప్రసాద్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, , దేవాలయ కమిటీ చైర్మన్ సిద్ధ గొని కృష్ణ గౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్, దొంత గోని శేఖర్ గౌడ్ వీరితో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు భక్తులు వేద పండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్ రెడ్డిరంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 3** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని ఇబ్రహీంపట్నం ప్రజల కల్పతరువు అయిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారికి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వేదిరి సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూటొక్క కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సికిందర్ రెడ్డి మాట్లాడుతూ....గత 40 సంవత్సరాల నుండి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ ప్రాంతంలో బలమైన నాయకుడిగా ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసి,వారిని నాయకులగా ఎదిగే విధంగా కృషిచేసి,నాలాంటి ఎంతోమంది కార్యకర్తలకు బాసటగా నిలిచిన నాయకులు, సుదీర్ఘమైన అనుభవం, సూదూరమైనటువంటి అలోచన కలిగిన ప్రజాబంధు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రాష్ట్ర క్యాబినెట్ లో స్థానం కల్పించాలని యువజన కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కట్ట మైసమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించామని మల్ రెడ్డి రంగారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, రంగారెడ్డి జిల్లా ప్రజల మనోభావాలను గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 3**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా డిఆర్ఓ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు.




ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి బి.కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు పి.రమేష్, వై.మాధవ రెడ్డి, కుల సంఘం నేతలు బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్, సి. హెచ్. కొండయ్య, చిత్తరంజన్, కాటపల్లి శ్రీశైలం పొన్నాల సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 3** ఆయిష్ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం చింతపల్లి సాయిబాబా గుడి ప్రాంగణంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిం చారు.

ఈ శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టరు ఇందిర ఆధ్వర్వంలో ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ శిబిరంలో మొకాళ్ళు నొప్పులకు, నడుమునొప్పి, జీర్ణకోశవ్యాధులకు, శ్వాసకోశ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించి వ్యాధులకు, మత్రపిండాలలో రాళ్ళకు, ఆర్శమొలలకు, చర్మ సంబంధ వ్యాధులకు, నరాల బలహీనతకు మందులు ఇవ్వడ మైనది.ఈ శిబిరంలో 150 మందికి పైగా రోగులుకు ఉచితం౧ మందులు ఇవ్వడమైనది. వైద్యశిబిరం చింతపల్లి బాబా గుడిలోప్రతి నెల మొదటి గురువారము నాడు గత 2 సంవత్సరములుగా జరుపబడుచున్నదని, రెండు సంవత్సరాలు పూర్తి అయి మూడవ సంవత్సరము లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆయుష్ విభాగము నుండి రీజనల్ డిప్యూటీ డెరెక్టర్ డాక్టరు రవి నాయక్ ముఖ్య అథితిగా విచ్చేసి కార్యక్రమన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది ౦ పాల్గొన్నారు.



# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కరం కోసం ఈ నెల 19

**పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల**

**పరిష్కరం కోసం ఈ నెల 19 నుంచి నిరవధిక**


**సమ్మె**

**బిమా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల**

**ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న**

**రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళు**

**తున్నామని**




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు పేర్కొన్నారు. నేడు రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ లనే నమ్ముకుని సేవలు చేస్తునాస్ కనీస వేతనాలు గాని ఉద్యోగ భద్రత గాని లేనటువంటి పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని, ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానన్న హామీ నేటికి నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని ఉద్యోగ భద్రత కల్పిస్తానని 34 రోజుల సమ్మెసందర్భంగాఅనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలు చేస్తుందని గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీ జేయుంచినప్పటికీ ఎస్టీవో లలో నిధులు లేక నిలిచిపోయాయి తప్ప వేతనాలు వచ్చిన పరిస్థితి లేదని గత ఆరు నెలలుగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలనిగత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని, 51 జీవో సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు పోరాటాలు ధర్నాలు చేస్తునలన్నా నిప్పుల మీద నీళ్లు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని ఇచ్చే వేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదని ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి స్వయంగా మా యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం మా గ్రామం పంచాయతీ కార్మికులలో మార్పు రావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడానికి మా యూనియన్ తో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరిపించి. మా సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు.అనంతరం జిల్లాలోని నాయకత్వం అంత రాబోయే కాలంలో నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ , యూనియన్ జిల్లా నాయకులు బచ్చలకూర శంకరయ్య, నందిగ్రామ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ కీ దాత కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**పి ఏ పల్లి మండలం పోతిరెడ్డి పల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 3**శ్రీ రామ నవమి సంధర్బంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్ లో బాగంగా ఈ సారి కూడా నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్ రెండవ బహుమతి 16000 రూపాయలు కె ఎల్ ఆర్ యువసేన కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి యువకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు . క్రీడాకారులకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటయాని అన్నారు యువత పోతిరెడ్డిపల్లి మరియు పెద్దమనుచుల అదేచనుసరాం ఇవ్వడం జరిగింది

# తుర్కయంజాల్ లో వీధి కుక్కల పట్టివేత.






**తుర్కయంజాల్ సూర్య టుడే:** వీధి కుక్కల పట్టివేత కార్యక్రమానికి ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. తుర్కయంజాల్ మున్సిపల్ లో గత కొన్ని నెలలుగా వివిధ కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని ప్రజలు అధికారులకు విన్నవించడంతోగురువారం బ్లూ క్రాస్ సభ్యుల తో కలసి అధికారులు కుక్కల పట్టివేతను ప్రారంభించారు.ఈ సందర్బంగా కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ

వీధి కుక్కలతో ఇబ్బందులు ఉంటే సానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్(99669 95842)కు ఫోన్ చేయాలని సూచించారు.ఎట్టకేలకు అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రతన్ టాటా వీలునామాలో సంచలన విషయాలు.. వంటవాడికి రూ.1.5 కోట్లు.. వారికి లక్షలాది రూపాయాలు!



దేశంలోని సుప్రసిద్ధ దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా వీలునామా వెల్లడైంది. దీని ప్రకారం, అతను తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని దానం చేశాడు. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ.3,800 కోట్లు. అందులో టాటా సన్స్ షేర్లు, అనేక ఇతర ఆస్తులు ఉన్నాయి..

%=ఘ్ఖుఅ ఙ్ఖు%: రతన్ టాటా వీలునామాలో సంచలన విషయాలు.. వంటవాడికి రూ.1.5 కోట్లు.. వారికి లక్షలాది రూపాయాలు%రతన్ టాటా 9 అక్టోబర్ 2024న 86 సంవత్సరాల వయసులో మరణించారు. ౦, అతను తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని దానం చేశాడు. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ.3,800 కోట్లు. అందులో టాటా సన్స్ షేర్లు, అనేక ఇతర ఆస్తులు ఉన్నాయి..రతన్ టాటా 9 అక్టోబర్ 2024న 86 సంవత్సరాల వయసులో మరణించారు. తన వీలునామాలో రూ. 10,000 కోట్ల విలువైన తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని పేదలు, పేదలకు సహాయం చేయడానికి ఒక %చీ+ూ%కి విరాళంగా ఇచ్చారు. కానీ దీనితో పాటు, అతను తన సేవకులు, ఉద్యోగులు, పెంపుడు కుక్క టిటో సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాడు. రతన్ టాటా తన చిరకాల వంటవాడు రాజన్ షాకు రూ.1 కోటి బహుమతిగా ఇచ్చారు. అలాగే, రూ.51 లక్షల రుణాన్ని కూడా మాఫీ చేశారు.రాజన్ షాకు తన జర్మన్ షెపర్డ్ కుక్క టిటోను జీవితాంతం చూసుకునే బాధ్యతను అప్పగించాడు రతన్ టాటా. దీనికోసం రూ.12 లక్షలు విడిగా ఇచ్చారు. దీనిలో అతను ప్రతి త్రైమాసికంలో రూ.30,000 పొందుతాడు. రతన్ టాటా తన దయగల స్వభావానికి ప్రసిద్ధి చెందారు. అతను తన డ్రైవర్ రాజు లియోన్ కు రూ.1.5 లక్షలు, రూ.18 లక్షల రుణాలను మాఫీ చేశాడు. తన ఇంట్లో పనిచేసే కార్ క్లీనర్లు, ప్యూన్లు వంటి సేవకులకు రూ.15 లక్షలు పంపిణీ చేయాలని కూడా రతన్ టాటా తన వీలునామాతో పేర్కొన్నారు. ఇది అతని సర్వీస్ సంవత్సరాల ప్రకారం అందించబడుతుంది.

## ఎడిటోరియల్

# పలుచనైపోతున్న పాత్రికేయం

ఏది పాత్రికేయం, ఎవరు అసలు సిసలు పాత్రికేయులు%?% ఈ ప్రశ్నలు తెలంగాణ ముఖ్యమంత్రిని మాత్రమే కాదు, ఎందరో పాత్రికేయులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. 1984 నుంచి రెండు దశాబ్దాల కాలంలో పత్రికా రంగం ఎన్నో విప్లవాత్మక మార్పులను చవిచూసింది. హ్యాండ్ కంపోజింగ్ దశనుంచి ఫోటో కంపోజింగ్ వరకూ ఎదిగింది. అప్పటి వరకూ కలం పట్టి మరీ ఏజెన్సీ కాపీలను తర్జుమా చేస్తూ వచ్చిన ఉపసంపాదకులు ఆ తరువాతి కాలంలో (కంప్యూటరైజేషన్ పుణ్యమా అంటూ) దశకంఠుడి తలల్లా పది రకాల బాధ్యతల్ని మోయాల్సి వచ్చింది. 2000 దశకం నాటికే జర్నలిజంలో విలువల పతనంతో నాలుగో స్తంభం బీటలు వారడం ప్రారంభమైంది. రాజకీయం వచ్చి పాత్రికేయాన్ని కబ్జా చేయటంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. యాజమాన్యం బాణీకి అనుగుణంగా దరువు వేసే కళాకారులుగా పాత్రికేయులు దిగజారిపోవాల్సి వచ్చింది. పాత్రికేయులు, పత్రికా స్వేచ్ఛ అన్నపదాలు రాజకీయ నాయకులు, వారి కొమ్ముకాసే వ్యక్తుల యాజమాన్యంలోని పత్రికలు, ప్రసార మాధ్యమాల సొత్తుగా పరిణామం చెందాయి. జర్నలిస్టుల హక్కుల కోసం అప్పటి వరకూ పోరాడుతూ వచ్చిన సంఘాలు సైతం నిస్సహాయ స్థితిలో పడిపోయాయి. మన వ్యవస్థలో ఓ డాక్టర్, ఓ టీచర్, ఓ సైనికుడు, ఓ పోలీసు, ఓ సాఫ్ట్ వేర్ నిపుణుడు కావాలంటే తగిన అర్హతలతో పలు రకాల పరీక్షలను అధిగమించి తీరాలి. అదే ఓ రాజకీయ నాయకుడో, జర్నలిస్టో కావాలంటే ప్రస్తుత కాలంలో గోరంత ప్రతిభ, కొండంత అదృష్టం మినహా ఏ విధమైన అర్హతలతో పనే లేకుండాపోయింది. ఎలక్ట్రానిక్ మీడియా ఆగమనంతో అది పరాకాష్ఠకు చేరింది. ముందొచ్చిన చెవుల కన్న వెనకొచ్చిన కొమ్ములువాడి అన్నట్లుగా తయారయింది.

ఆ తర్వాతి కాలంలో తగిన అర్హతలు, సామర్థ్యం లేకున్నా కుప్పలు తెప్పలుగా జర్నలిస్టులు పుట్టుకువచ్చారు. ప్రపంచీకరణ, మీడియా విప్లవంతో చేతిలో సెల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్టుగా మారిపోయారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో సెల్ ఫోన్లు ఉన్న ఇంటికో జర్నలిస్టు ఉన్నారన్నా అది ఏ మాత్రం అతిశయోక్తి కాదు. జర్నలిజం గురించి, విలువల గురించి కనీస అవగాహనలేని వారికి స్వీయ నియంత్రణ, లక్ష్మణ రేఖలు గురించి తెలుస్తాయనుకోడం అత్యాశే అవుతుంది. యజమానులకు, యాజమాన్యాలకు, రాజకీయ వర్గాలకు నచ్చినవారే పాత్రికేయులు కావడం గత రెండు దశాబ్దాల కాలంలో చోటు చేసుకొన్న విషాదం. దేశంలోనే అత్యధికంగా 24 వేల మంది (ప్రభుత్వ గుర్తింపు పొందిన) జర్నలిస్టులు మన రాష్ట్రంలో ఉన్నారంటే ముక్కుమీద వేలేసుకోక తప్పదు.

అసలు సిసలు జర్నలిస్టులు తెర వెనుక చాలీచాలని జీతాలు, అవమానాలతో ఉక్కిరిబిక్కిరవుతుంటే కొందరు కొసరు, ప్రాపకపు జర్నలిస్టులు మాత్రం తెరముందు తమ అజ్ఞానం ప్రదర్శిస్తూ పాత్రికేయ విలువల్ని ఆరునిలువుల లోతున పాతిపెడుతున్నారు. పాత్రికేయ వృత్తినే నవ్వులాట స్థాయికి దిగజార్చిన సంఘటనలు కోకొల్లలు. ప్రస్తుత జర్నలిజంలో విలువలను పరిరక్షించాలంటే జర్నలిస్టు అన్నపదానికి స్పష్టమైన అర్హత, ఖచ్చితమైన నిర్వచనాన్ని ఇవ్వాల్సిన గురుతర బాధ్యత పాత్రికేయ పెద్దలపైన ఉంది. అసలు సిసలు జర్నలిస్టులను గుర్తించే సమయంలో ప్రభుత్వ వ్యవస్థలు రాజీలేని ధోరణిలో వ్యవహరించాల్సిన పరిస్థితి అనివార్యంగా కనిపిస్తోంది. జర్నలిజం పేరుతో దందాలు చేసేవారిని, నకిలీ జర్నలిస్టులను కటకటాల వెనుకకు పంపే పరిస్థితి రావాలి. జర్నలిస్టులు కానివారి చేతిలో అక్రిడిటేషన్ కార్డు ఉంటే మంజూరు చేసినవారిపైన, పొందినవారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఆదర్శవంతమైన పాత్రికేయులు రావాలంటే ఆదర్శవంతమైన వ్యక్తులు, యజమానుల చేతిలో మీడియా సంస్థలు, వ్యవస్థలు ఉండి తీరాలి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యపడుతుందా? అంటే సాధ్యం కాదనే చెప్పాలి.అడుసు తొక్కనేల, కాలు కడగనేల అనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్‌కు అతికినట్లుగా సరిపోతుంది. ఎందుకంటే, అధికారపగ్గాలు చేపట్టిననాటినుంచీ ఆయన చేస్తున్న పని అదే. తాజాగా ఇరాన్ విషయంలోనూ అదే జరుగుతోంది. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబు దాడికి సైతం వెనుకాడబోమంటూ ఆయన హెచ్చరిస్తున్నారు. అణ్వాయుధాలు సమకూర్చుకునే దిశగా ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని భారీయెత్తున చేపట్టడం అమెరికాకు, దాని మిత్రదేశం ఇజ్రాయెల్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే, ఇరాన్ ఎందుకిలా చేస్తోందని ప్రశ్నించుకుంటే అందుకు ట్రంప్ మహాశయుడే కారణమని చెప్పకతప్పదు.ఒకప్పుడు ఇరాన్ అణ్వాయుధాల తయారీయే లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా శుద్ధిచేసిన యురేనియం నిల్వలను భారీగా సమకూర్చుకోవడం మొదలుపెట్టింది.

# ధీరోదాత్త వనిత సునీత




ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్.ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది.

ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగస్టు 1998లో శిక్షణ మొదలైంది.

తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సూల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది.

అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు.

జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది.

వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. ఈ కోర్సును ఎంచుకునేటప్పుడు, భారతదేశంలో ఈ కెరీర్ మార్గాన్ని అనుసరించే అమ్మాయిలకు పరిమిత అవకాశాలు ఉన్నందున, ప్రొఫెసర్లు ఆమెను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయితే, చావ్లా ఇదే తాను నిర్ణయించుకున్న అంశమని పట్టుబట్టారు.

ారతబాలికలకు సైన్స్ విద్య అవకాశాలను అందించడం పట్ల చావ్లాకు ఎంతో మక్కువ ఉండేది. ఆమె వ్యోమగామిగా ఉన్న సమయంలో కల్పన చదువుకున్న బడి పిల్లలకు నాసా సంస్థ సమ్మర్ స్పేస్ ఎక్స్‌పీరియన్స్ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది. 1998 నుండి ప్రతి సంవత్సరం, ఆ స్కూల్ ఇద్దరు బాలికలను హ్యూస్టన్‌లోని ఫౌండేషన్ ఫర్ ఇంటర్నేషనల్ స్పేస్ ఎడ్యుకేషన్ యునైటెడ్ స్పేస్ స్కూల్‌కు పంపేది. కల్పన ఆ బాలికలను తన ఇంటికి భారతీయ విందుకు ఆహ్వానించేది. కల్పనా చావ్లా కొలంబియా అంతరిక్ష షటిల్ (1997) నుండి అనేక ప్రయోగాలను నిర్వహించింది. వాటిలో సూక్ష్మగురుత్వాకర్షణలో మొక్కల పునరుత్పత్తిని అధ్యయనం చేసే ప్రాజెక్టులు, అంతరిక్షంలో పదార్థాలు ఎలా ప్రవర్తిస్తాయో అధ్యయనం చేయడం వంటివి ఉన్నాయి. అదనంగా, చావ్లా రోబోటిక్ ఆర్మ్ను ఉపయోగించి స్పార్టాన్ 201 అనే ఉపగ్రహాన్ని మోహరించారు. ఇది సూర్యుని బయటి పొర అయిన కరోనాను అధ్యయనం చేయడానికి ఉద్దేశించబడింది. 2003లో, స్పేస్‌షటిల్ కొలంబియా విపత్తులో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు సిబ్బందిలో కల్పన ఒకరు. అయితే, చావ్లా వారసత్వం కొనసాగుతోంది. ముఖ్యంగా, ఆమె ప్రతిభ, కృషి భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా యువత అంతరిక్షయానంలో కెరీర్లను పరిగణించేలా ప్రేరణ నిచ్చింది.- %ూaజవతీఅంవవవత్ - %ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల దగ్ధం వ్యవహారం న్యాయ వ్యవస్థపై కమ్ముకున్న అసంతృప్తి, అవిశ్వాసులకు ఆజ్యం పోస్తోంది. ఈ విషయమై బహిరంగ దర్యాప్తుకు, చర్చకు అటు సుప్రీం కోర్టు, ఇటు కేంద్ర ప్రభుత్వం సైతం నిరాకరించడంతో న్యాయ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. సాధారణ నేర దర్యాప్తు ప్రక్రియకు తిలోదకాలిచ్చి, అంతర్గత విచారణ పేరుతో కనీసం ఎఫ్ఐఆర్ దాఖలుకు సైతం సుప్రీం కోర్టు నిరాకరిస్తుంది. అంతర్గత విచారణ నివేదిక అనంతరం చూద్దాం అంటున్నది. మరోవంక, ఈ విషయమై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చొరవ తీసుకొని తన ఛాంబర్‌లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు గాని పార్లమెంట్ ఉభయ సభలలో ఈ విషయమై చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

పజాస్వామ్యానికి పుట్టినిల్లు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అని చెప్పుకునే మన దేశంలో మాత్రమే పార్లమెంటు సభ్యులు తమ జీతాలను తామే పెంచుకొంటుంటారు. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకొంటుంటారు. ఈ వ్యవస్థలపై వస్తున్న తీవ్రమైన ఆరోపణల విషయంలో బహిరంగ విచారణకు సిద్ధపడరు. నోట్ల కట్టల దగ్ధం విషయంలో జస్టిస్ వర్మను దోషిగా పేర్కొనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన నివేదికలో స్పష్టం చేశారు. ఆ నివేదికను వెబ్ సిట్‌లో ప్రచురించడం ద్వారా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా అత్యున్నత స్థాయిలో పారదర్శకతకు దోహదపడ్డారని ప్రశంసలు అందుకున్నారు. అయితే ఆ వెంటనే ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా సుప్రీం కోర్టు నివారించడం విస్మయం కలిగిస్తోంది.మూడు నెలల వ్యవధిలో న్యాయమూర్తులపై అంతరంగిక విచారణకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా ఆదేశించడం ఇది రెండో సంఘటన కావడం గమనార్హం. గత డిసెంబర్‌లో అలహాబాద్ న్యాయమూర్తి శేఖర్ యాదవ్ ఉమ్మడి పౌరస్మృతి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు సైతం ఇటువంటి నిర్ణయమే తీసుకున్నారు. మరోవంక జస్టిస్ వర్మను బార్ అసోసియేషన్‌ల అభ్యంతరాలను ఖాతరు చేయకుండా అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం ద్వారా సుప్రీం కోర్టుతో పాటు, కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవహరించిన తీరు మన న్యాయవ్యవస్థలో ఎటువంటి జవాబుదారీతనానికి దోహదపడదని స్పష్టం అవుతుంది. అయితే నేడు న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ప్రవర్తన పట్ల సమాజం సునిశితంగా గమనిస్తోంది మరచిపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలలో వారి వ్యవహారాలు తరచూ బహిర్గతం అవుతున్నాయి.అదే విధంగా అవినీతి ఆరోపణలు తలెత్తినప్పుడు ఆరోపణలకు గురైన వారిని బదిలీ చేయడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించే పాతకాలపు ప్రయత్నాలు ఇప్పుడు చెల్లుబాటు కావని కూడా గుర్తించాలి. అదే ధోరణిలో వెంటనే జస్టిస్ వర్మను అలహాబాద్‌కు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకోగానే 'మీకు పనికిరాని చెత్త'ను మాకు పంపుతారా? అంటూ అలహాబాద్ బార్ అసోసియేషన్ ఆగ్రహం, నిరసన వ్యక్తం చేయడం గమనించాలి.

# పెడదారిన బంగ్లాదేశ్

కోరి కొరివితో తల గోక్కోవాలనుకుంటే ఎవరేం చేయగలరు? పొరుగున ఉన్న బంగ్లాదేశ్ చేస్తున్నది అదే. షేక్ హసీనా ప్రభుత్వం పతనమయ్యాక నోబెల్ బహుమతి విజేత మహ్మద్ యూనుస్ నాయకత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం వింత పోకడలను గమనిస్తే ఆ దేశం అంతకంతకు పతనావస్థకు చేరువవుతోందని అనిపించకమానదు. హసీనాకు రాజకీయ ఆశ్రయమిచ్చిందనే అక్కసుతో ఇండియాతోనూ, యుఎస్ ఎయిడ్ నిధులను నిలిపివేసిందనే దుగ్ధతో అమెరికాతోనూ వైరం పెంచుకుంటున్న యూనుస్ ప్రభుత్వం శత్రువుకి శత్రువు మనకు మిత్రుడనే చందంగా చైనా, పాకిస్తాన్‌లతో స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

ఇందులో భాగమే బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు యూనుస్ చైనా పర్యటన. ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను కాంక్షించడం ఏమాత్రం తప్పుకాదు. ఆ మాటకొస్తే, తన ప్రభుత్వం పతనం కావడానికి ముందు షేక్ హసీనా కూడా చైనాలో పర్యటించి వచ్చారు. కానీ, యూనుస్ తాజా పర్యటన వెనుక అంతరార్థం వేరు. ఇండియాకు వ్యతిరేకంగా చైనాతో చేతులు కలపాలనేది ఆయన వ్యూహంగా కనబడుతోంది. పెట్టుబడులు ఆశించడంతో సరిపెట్టుకోకుండా ఇండియాపై అక్కసు వెళ్లగక్కడం ద్వారా చైనాకు మరింత దగ్గర కావాలనే ఉబలాటం ఆయన మాటల్లో ప్రస్ఫుటంగా కనిపించింది. 'ఇండియాలోని ఈశాన్య రాష్ట్రాలకు సముద్రమార్గం లేదు. ఈ రాష్ట్రాలకు ఒక రకంగా మేమే సాగర రక్షకులం కాబట్టి చైనా తన ఆర్థిక బేస్‌ను విస్తరించుకోవడానికి ఈ ప్రాంతం అన్ని విధాలా అనుకూలం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇండియా పట్ల ఆయనకున్న ద్వేషాన్ని చెప్పకనే చెబుతున్నాయి. యూనుస్‌తో సహా ఆయన మంత్రివర్గంలోని 24 మందికి ఎలాంటి పాలనానుభవం లేకపోవడమే ఇప్పుడు బంగ్లాదేశ్ భవిష్యత్తుకు పెనుముప్పుగా గోచరిస్తోంది. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు దేశంలో అంతర్గతంగా చెలరేగుతున్న అల్లర్లను, హింసాకాండను అణచివేయడంలో విఫలమైన యూనుస్.. చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు దగ్గరయ్యేందుకు అర్రులు చాస్తున్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటివరకూ భారత ప్రధాని మోడీని కలుసుకునేందుకు యూనుస్ చేసిన ప్రయత్నాలేమీ లేకపోగా ఇండియాను కాదని చైనాలో పర్యటించడాన్ని బట్టి ఆయన తెంపరితనం ఏమిటో అర్థమవుతున్నది.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో యూనుస్ ప్రభుత్వం విఫలమైందని మోడీ ప్రభుత్వం ఆగ్రహంతో ఉంది.ఇదే విషయంలో అమెరికా సైతం పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాకు దగ్గర కావాలనుకోవడం ఆత్మహత్యసదృశం అవుతుందనే వాస్తవాన్ని యూనుస్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను చూసైనా గ్రహించాలి. ఆర్థిక కారిడార్ నిర్మాణం పేరిట పాకిస్తాన్‌కు ఇబ్బడిముబ్బడిగా రుణాలిచ్చి ఆ దేశాన్ని తన చేతిలో పెట్టుకున్న చైనాకు ఇప్పుడు యూనుస్ పుణ్యమాని బంగ్లాదేశ్‌లోనూ పాగా వేసే అవకాశం చిక్కింది. చైనా రుణపాశానికి చిక్కితే దాసోహమనడం తప్ప మరో మార్గం ఉండదన్నమాటే. పాకిస్తాన్ నుంచి విడివడి, బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించడం వెనుక ఇండియా పోషించిన పాత్ర ఏమిటో ఎవరిని అడిగినా చెబుతారు.

ఇరు దేశాల మధ్య గత ఐదున్నర దశాబ్దాలుగా స్వేచ్ఛా వాణిజ్యం, ద్వైపాక్షిక బంధం దృఢంగా పెనవేసుకున్నాయి. విద్యుత్, ఇంధన రంగాల్లో బంగ్లాదేశ్‌కు ఇండియా సహకారం అత్యంత ఆవశ్యకం. అలాగే బంగ్లాదేశ్‌లో రాజకీయ సుస్థిరత ఇండియాకు ఎంతో కీలకం. బంగ్లాదేశ్‌లో మతపరమైన ఉద్రిక్తతలు, అల్లర్లు చెలరేగితే ఈశాన్య రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్‌లోనూ ఉగ్రవాదం భగ్గుమనే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇండియా తన రాజకీయ విజ్ఞతను ప్రదర్శించడం వాంఛనీయం. యూనుస్ తాత్కాలిక ప్రభుత్వం మరో పది నెలలు అధికారంలో ఉండవచ్చు.ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో చెప్పడం కష్టం. కాబట్టి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, కొత్తగా ఏర్పడిన నేషనల్ సిటిజన్ పార్టీలతో సంప్రదింపులు ప్రారంభించాలి. అదే సమయంలో ఈశాన్య ప్రాంతంలో ఉగ్రవాదం తలెత్తకుండా సరిహద్దులను పటిష్టం చేయాలి. మరోవైపు ఇంట గెలవకుండా రచ్చ గెలవాలనుకుంటున్న యూనుస్ ప్రభుత్వం ఇకనైనా వాస్తవాలను గ్రహించడం మంచిది. మైనారిటీలపై జరుగుతున్న దాడులను, విద్యార్థులలో పెరుగుతున్న అసమ్మతిని అరికట్టి, వీలైనంత త్వరగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేయడం యూనుస్ ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం.

# హెపటైటిస్‌ను అరికడదాం కాలేయాన్ని కాపాడుకుందాం!

**ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.**

### ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. ఆర్‌ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.


ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.

### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్‌ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.




### నివారించేద్దాం..

-సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

-గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

-హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు.-లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

-దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్‌ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



## మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!

**నోటి శుభ్రత మాట దేవుడెరుగు**
**బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు**
**వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిళ్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు **ఇలా** అవుతుందని చెబుతున్నారు.

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు.వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది.నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.



## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్ధంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.



## ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా- కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింధ్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

## వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!



ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ొా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్దతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# చుట్టమల్లే ట్రోల్స్.. అసలు జాన్వీ ఏమందంటే..



దేవర సినిమా నుంచి సెకండ్ సింగిల్ గా చుట్టమల్లే సాంగ్ ప్రేక్షకుల ముందుకి వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మీద చిత్రీకరించిన ఈ రొమాంటిక్ సాంగ్ కి పబ్లిక్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్యూర్ మెలోడీ బీట్ తో సాగే ఈ రొమాంటిక్ విరహగీతంలో జాన్వీ కపూర్ ని కొరటాల శివ చాలా గ్లామరస్ గా చూపించారనే మాట వినిపిస్తోంది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అయితే ఈ సాంగ్ చూసిన తర్వాత చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. అనిరుద్ రవిచందర్ దేవర సినిమాకి అద్భుతమైన సాంగ్స్ ని అందిస్తున్నాడనే కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఫియర్ సాంగ్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అంతకంటే ఎక్కువగా చుట్టమల్లే సాంగ్ కి ప్రేక్షకాదరణ లభిస్తోంది. ఈ సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. యుట్యూబ్ లో 50 మిలియన్ వ్యూస్ ని క్రాస్ చేసి నెంబర్ వన్ స్థానంలో నడుస్తోంది. మధ్యలో కాస్త ట్రోల్స్ వచ్చినా ఆ విషయంను మేకర్స్ పెద్దగా పట్టించుకోలేదు. హీరోయిన్ కూడా అవేమి పట్టించుకోకుండా కేవలం పాజిటివ్ గానే రెస్పాండ్ అయ్యింది. తాజాగా ఈ సాంగ్ కి వస్తోన్న రెస్పాన్స్ పై జాన్వీ కపూర్ రియాక్ట్ అయ్యింది. చుట్టమల్లే సాంగ్ కి ట్రోలింగ్ రానందుకు చాలా హ్యాపీగా ఉందని జాన్వీ కపూర్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నెగిటివ్ ట్రోల్స్ వస్తాయేమో అని భయపడ్డాను. కానీ సాంగ్ కి వస్తోన్న స్పందన చూసిన తర్వాత చాలా సంతోషంగా ఉంది. తన డాన్స్ తో పాటు, జూనియర్ ఎన్టీఆర్ తో ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ కూడా బాగుందనే ఫీడ్ బ్యాక్ పబ్లిక్ నుంచి వస్తోందని తెలిపారు. ఈ సాంగ్ పై అప్పుడే సోషల్ మీడియాలో షార్ట్స్ క్రియేట్ చేసి విపరీతంగా షేర్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ కూడా వీటిని తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేస్తోంది. టాలీవుడ్ లో గ్రాండ్ ఎంట్రీని జాన్వీ కపూర్ ఎక్స్ పెక్ట్ చేసింది. బాలీవుడ్ లో ఆశించిన స్థాయిలో క్రేజ్ రాకున్న తెలుగు ప్రేక్షకులు మాత్రం కచ్చితంగా సక్సెస్ తో స్వాగతం చెబుతారని జాన్వీ కపూర్ భావించింది. దానికి తగ్గట్లుగానే ప్రస్తుతం దేవర నుంచి వచ్చిన రొమాంటిక్ సాంగ్ కి భారీ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా జాన్వీ కపూర్ అందానికి ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉందనే మాట వినిపిస్తోంది. ఈ సాంగ్ తో మూవీ పైన కూడా అంచనాలు పెరిగాయి. సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా దేవర మూవీ రిలీజ్ కాబోతోంది. కచ్చితంగా మూవీ వండర్స్ క్రియేట్ చేస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.


# పీకాక్ పై జాన్వీ ధగధగలు

# జివ్వు మనిపించేలా!




బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికల్లో తానో బ్రాండ్ అని తొలి నాళ్లలో ముద్ర వేసేసింది. అటుపై నటిగా పరిణితి చెందుతోన్న క్రమం కొద్దీ ఎంపికల్లో మరింత యూనిక్ స్టైల్ ని అనుసరించడం మొదలు పెట్టింది. బ్యూటీ పరంగా ఎలివేషన్ కోసం అమ్మడు సరిహద్దులు ఎప్పుడో దాటిపోయింది. విదేశీ మోడల్స్ నే తలపించేలా? ఎన్నో ఎంపికల్లో మెరిసింది. మురిపం నెక్ట్స్ లెవల్ అనొచ్చు. డిజైనర్ దుస్తుల్లో జాన్వీ స్టైల్ కా బాప్ అనిపించింది. పింక్ అండ్ రెడ్ కాంబినేషన్ ఎంపికలో ఎంతో ఆకర్షణీయంగా హైలైట్ అవుతుంది. గులాబీ రంగు బాటమ్ పై మ్యాచింగ్ టాప్ ధరించి ఆద్యంతం స్కిన్ షోని హైలైట్ చేసింది. ఆ డిజైనర్ ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ఎరుపు రంగు ఫ్లోరల్ ఎంపిక మరింత ఆకర్షణీయంగా మలిచింది. ఇక జాన్వీ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్..హెయిర్ స్టైల్..అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇప్పటికే అమ్మడు పీకాక్ కోసం చాలా సందర్భాల్లో ఫోటో సెషన్లు ఇచ్చింది. డిజైనర్ దుస్తుల్లో వివిధ భంగిమల్లో జాన్వీ అందాలతో కుర్రకారుని ఆకర్షించిన సందర్భాలెన్నో. పీకాక్ కవర్ పేజీలు అంటేనే బాలీవుడ్ భామలకు ఓ బ్రాండ్. జాన్వీలాంటి ఫేం ఉన్న బ్యూటీ మెరిసిందంటే? మరింత సంచలనమే.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది. జాన్వీ అభిమానులు ఆమె అందాన్ని పొగిడేస్తూ రకరకాల కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక జాన్వీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు, హిందీ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుం ది . యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'దేవర'లో నటిస్తోంది. ఇది పూర్తి కాగానే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మరో సినిమా చేయనుంది. జాన్వీ ఊ కొట్టాలేగానీ ఇంకా చాలా మంది హీరోలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారు.

# రామ్ చరణ్ మూడు పాత్రలు.. నిజమెంత?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో రామ్ చరణ్ చేస్తోన్న మూవీ ఇదే కావడంతో ఎక్స్ పెక్టేషన్స్ భారీగా పెట్టుకున్నారు. శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దిల్ రాజు భారీ బడ్జెట్ తో మూవీని నిర్మిస్తున్నారు. రామ్ చరణ్ అయితే ఇప్పటికే గేమ్ చేంజర్ లో తన పోర్షన్ కి సంబందించిన షూటింగ్ కంప్లీట్ చేసుకున్నారు. పెండింగ్ వర్క్ ని ప్రస్తుతం శంకర్ ఫినిష్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో రామ్ చరణ్ త్రిపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం కొద్ది రోజులుగా నడుస్తోంది. మూడు విభిన్న పాత్రలలో ఈ మధ్యకాలంలో జూనియర్ ఎన్టీఆర్ చేశారు. జై లవకుశ సినిమాలో జూనియర్ అన్నదమ్ములుగా మూడు డిఫరెంట్ రోల్స్ లో కనిపించాడు. అందులో ఒకటి నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ కూడా ఉండటం విశేషం. దీంతో రామ్ చరణ్ గేమ్ చేంజర్ లో మూడు భిన్నమైన రోల్స్ లో నటిస్తున్నాడనే టాక్ రావడంతో మెగా ఫ్యాన్స్ చాలా చాలా ఆసక్తి పెరిగింది. అయితే నిజానికి చరణ్ ఈ సినిమాలో తండ్రి కొడుకులుగా రెండు పాత్రలలోనే కనిపించబోతున్నాడంట. తండ్రి అప్పన్న క్యారెక్టర్ పొలిటికల్ లీడర్ గా ఉండబోతోంది. అతనికి జోడీగా అంజలి నటించింది. ఆ పాత్రకి మంచి ప్రాధాన్యత ఉంటుందంట.అతని కొడుకు రామ్ నందన్ క్యారెక్టర్ లో రెండు వేరియేషన్స్ ఉంటాయని తెలుస్తోంది. కొంత భాగం కాలేజీ స్టూడెంట్ గా రామ్ చరణ్ ఆ పాత్రలో కనిపిస్తాడంట. తరువాత సివిల్ సర్వీస్ సాధించి ఐఏఎస్ ఆఫీసర్ గా మారిన తర్వాత కంప్లీట్ న్యూ లుక్ లో చరణ్ క్యారెక్టర్ ఉంటుందంట. ఈ రెండు క్యారెక్టర్స్ వేరియేషన్స్ కూడా చాలా పెర్ఫెక్ట్ గా శంకర్ డిజైన్ చేశారంట. ఎస్.జె. సూర్య ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటించాడు. అవినీతి రాజకీయ నాయకుడిపై పోరాడే ఐఏఎస్ ఆఫీసర్ గా రామ్ చరణ్ కనిపిస్తాడని తెలుస్తోంది. మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు సినిమాలో అదిరిపోయే పాటలు, రామ్ చరణ్ మాస్ స్టెప్పులు ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే థమన్ కూడా గేమ్ చేంజర్ లో సాంగ్స్ కి ఫ్యాన్స్ థియేటర్స్ లోనే డాన్స్ చేస్తారని చెప్పుకొచ్చాడు. ఈ మూవీ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకి రానుందని దిల్ రాజు ఇప్పటికే కన్ఫర్మ్ చేశారు.



# మాజీలిద్దరు మళ్లీ బ్యాచిలర్ అయ్యేనే!

ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధాకపూర్ మధ్య ఏ రేంజ్ లవ్ స్టోరీ నడిచిందో తెలిసిందే. 'ఆషికీ-2' లో ఆన్ స్క్రీన్ పై రొమాంటిక్ లవ్ స్టోరీలో కలిసి నటించి...ఇద్దరు రియల్ లవ్ స్టోరీలో మునిగిపోయారు. కొన్నాళ్ల పాటు బాలీవుడ్ లో బెస్ట్ లవర్స్ గా కొనసాగారు. ఇద్దరి మధ్య అన్యోన్యత చూసి పెళ్లి చేసుకోవడం ఖాయమనుకున్నారు. ఇద్దరి మధ్య అంతటి సీరియస్ లవ్ ట్రాక్ నడిచింది అప్పట్లో. కానీ కాలం ఆ ప్రేమను దూరం చేసింది.ఇద్దరి మధ్య ఎడబాటు మొదలవ్వడంతో బ్రేకప్ తో వేరయ్యారు. ఆ తర్వాత ఎవరి ప్రయాణం వారిది అన్నట్లుగా ముందుకు సాగారు. చాలా కాలం పాటు మళ్లీ లవ్ లో పడింది లేదు. కొన్నేళ్ల తర్వాత మళ్లీ ఆదిత్యా రాయ్ కపూర్...యువ నాయిక అనన్యా పాండేకి దగ్గరయ్యాడు. వీళ్లిద్దరి మధ్య కూడా ప్రేమ పరుగులే పెట్టింది. పరిచయం స్నేహంగా మారడం..అటుపై అది ప్రేమగా రూపంతరం చెందడంతో? బాండింగ్ మరింత బలపడింది. కానీ అది కూడా కొంత కాలమేనని బ్రేకప్ తో జనాలకు అర్దమైంది. ఇటీవలే ఈ జోడీ కూడా వేరయ్యారు. బ్రేకప్ పార్టీని సైతం ఎంతో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ప్రత్యేకంగా స్నేహితుల్ని ఆహ్వానించి మరీ విడిపోతున్నామని చెప్పి పుల్లుగా పార్టీ ఎంజాయ్ చేసారు. సరిగ్గా ఇదే సమయంలో శ్రద్ధాకపూర్ కూడా రాహుల్ మోడీతో సీరియల్ లవ్ లో ఉన్నట్లు నెట్టింట ప్రచారం ఊపందుకుంది. కలిసి పార్టీలకు వెళ్లడం...వెకేషన్లకు వెళ్లడం..ఎయిర్ పోర్టులో జంటగా చిక్కడం వంటి సన్నివేశాలో వీళ్లిద్దరి మధ్య వీడదీయరాని బంధం ఏర్పడిందని బాలీవుడ్ మీడియా కోడై కూసింది. అయితే ఇది కూడా మూడు నాళ్ల ముచ్చటేనని గత నెలలోనే తేలిపోయింది. రాహుల్ మోడీని శ్రద్ధా కపూర్ ఇన్ స్టాలో అన్ ఫాలో చేయడంతో ఇది తెగిపోయిన బంధమేనని మీడియాలో హైలైట్ అయింది. అలా ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధ కపూర్ మళ్లీ ఏకాకులుగా మారారు. ప్రస్తుతం ఇద్దరు బాలీవుడ్ లో తోడు లేని బ్యాచిలర్స్. మరి మళ్లీ ఆ ఇద్దరు కలిసే అవకాశం ఏదైనా? ఉందా? అన్నది చూడాలి.

# తాప్సీ క్రేజీ సీక్వెల్.. రెస్పాన్స్ ఎలా ఉందంటే..



తాప్సి, విక్రాంత్ మస్సే లీడ్ రోల్ లో 2021లో వచ్చిన హసీనా దిల్ రుబాకి నెట్ ఫ్లిక్స్ లో విపరీతమైన ఆదరణ లభించింది. మూవీకి ఏవరేజ్ టాక్ వచ్చిన కూడా ఓటీటీలో మాత్రం ఆ టైంలో మూవీ హైయెస్ట్ వ్యూవర్ షిప్ ని సొంతం చేసుకుంది. ఫ్యామిలీ క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో ఆ సినిమా తెరకెక్కింది. తాప్సి, విక్రాంత్ భార్య భర్తలుగా మొదటి పార్ట్ లో నటించారు. హసీనా దిల్ రుబాకి సీక్వెల్ గా ప్యార్ అయి హసీనా దిల్ రుబా మూవీ వచ్చింది. ఇందులో కూడా విక్రాంత్ పాత్ర ఉంటుంది. అయితే ఫ్లాష్ బ్యాక్ నెరేషన్స్ లోనే ఆయన క్యారెక్టర్ ఉంటుంది. డైరెక్ట్ ఓటీటీలోనే ఈ మూవీ రిలీజ్ అయ్యింది. మొదటి సినిమా మీద ఉన్న హైప్ కారణంగా ఈ సీక్వెల్ కి కూడా ఓటీటీ ప్రేక్షకుల నుంచి మంచి అటెన్షన్ క్రియేట్ అయ్యింది. తాప్సికి కూడా ఈ మధ్య సరైన సక్సెస్ లేకపోవడంతో ఈ సీక్వెల్స్ పై చాలా హోప్స్ పెట్టుకుంది. ఇదిలా ఉంటే ఆగష్టు 9న రిలీజ్ అయిన ప్యార్ అయి హసీనా దిల్ రుబాకి పబ్లిక్ నుంచి మిక్స్డ టాక్ వస్తోంది. సినిమాలో థ్రిల్లర్ ఎలిమెంట్స్, తో పాటు ఇంటరెస్టింగ్ ట్విస్ట్ లు ఉన్నాయని అంటున్నారు. సినిమా కథలోకి వెళ్తే రాణి, రిషబ్ వేరొక ప్రాంతానికి వెళ్ళిపోయి వారి ఐడెంటిటీ మార్చుకొని హ్యాపీగా బ్రతుకుతూ ఉంటారు. సీక్రెట్ గా కలుస్తూ వేరొక దేశం వెళ్లిపోవాలని అనుకుంటారు. నీల్ మేనమామ ఈ కేసు అనుమానాలు వ్యక్తం చేయడంతో మరల కేసుని రీఓపెన్ చేస్తారు. దీంతో వారి ప్లాన్ తలక్రిందులు అవుతుంది. తరువాత కథ ఇంటరెస్టింగ్ కోణంలోకి వెళ్తుంది. ఊహించని ట్విస్ట్ లతో సాగుతుంది.